ప్రజాశక్తి
ఆదివారం 10 సెప్టెంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

టిడిపి శ్రేణుల ఆగ్రహావేశాలు

- బాబు అరెస్టును ఖండిస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు
- విశాఖ, అనకాపల్లిల్లో అరెస్టుల పర్వం
- ముఖ్య నేతలంతా గృహ నిర్బంధం
- ఉదయం డిపోలకే పరిమితమైన బస్సులు

అరెస్టు అనంతరం మీడియాతో మాట్లాడుతున్న గంటా

విశాఖలో టిడిపి కార్యకర్తను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నిన్నటి వరకూ కూల్ కూల్‌గా ఉన్న రాజకీయ వాతావరణం చంద్రబాబు అరెస్టుతో శనివారం ఒక్కసారిగా హీటెక్కింది. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నంద్యాలలో సిఐడి అధికారులు అరెస్టు చేయడంతో ఆ పార్టీ నాయకులు, దిగువ శ్రేణి నేతలు, కార్యకర్తల్లో ఆగ్రహావేశాలు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో కనిపించాయి. తెలుగు తమ్ముళ్ల పలుచోట్ల ఆందోళనలకు దిగారు. ఉదయం 11 గంటల వరకూ బస్సులు ఆర్‌టిసి డిపోలకే పరిమితమయ్యాయి. ప్రధాన కూడళ్లలో పోలీసు పహారా కొనసాగింది. తెల్లారేసరికే టిడిపి ముఖ్య నేతలందరినీ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. విశాఖ మిగతా 2లో..

ప్రభుత్వ తీరు అభ్యంతరకరం : సిపిఎం

వార్త 8లో..

డాక్టరేట్లు అందుకున్న వారితో గవర్నర్ అబ్దుల్ నజీర్

విద్యతో మెరుగైన భవిష్యత్తు

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

ఘనంగా ఎయు స్నాతకోత్సవం

వార్త మెయిన్‌లో..

మొదటి పేజీ తరువాయి..

విశాఖలో డిపోకే పరిమితమైన బస్సులు

టిడిపి శ్రేణుల ఆగ్రహావేశాలు

జిల్లా పద్మనాభంలో టిడిపి కార్యకర్తలు ఆందోళనకు దిగగా ముగ్గురిని అరెస్టు చేశారు. తగరపువలస వై.జంక్షన్‌లో టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. భీమిలి రోడ్డు పాత ఆంధ్రా బ్యాంక్ జంక్షన్ వద్ద టైర్లు కాల్చి నిరసన తెలిపారు. భీమిలి గంట స్తంభం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్దపెట్టున నినదించగా 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశాఖ నగరంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత, మాజీ మంత్రి కొండ్రు మురళి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అనకాపల్లి జిల్లాలో దేవరాపల్లి, కె.కోటపాడు, కశింకోట, రాంబిల్లి, పరవాడ, యలమంచిలి, మునగపాక సహా అన్ని మండలాల్లో టిడిపి కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. అనకాపల్లిలో మాజీ ఎమ్మెల్సీ, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావును అదుపులోకి తీసుకొని బుచ్చయ్యపేట పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఆయన అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని పరవాడ మండలం వెన్నలపాలెంలోని ఆయన స్వగృహంలో హౌస్ అరెస్టు చేశారు. ఆ తరువాత అచ్యుతాపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. నర్సీపట్నంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. రాజకీయంగా నిన్నటి వరకూ నిరుత్సాహంగా ఉన్నవారు సైతం విశాఖ నగరంలో ఒక్కసారిగా జగన్ వ్యతిరేక నినాదాలతో ఉవ్వెత్తున ఎగసిపడ్డారు. ఎలాంటి ముందస్తు నోటీసూ లేకుండా.. శనివారం అరెస్ట్ చేయడం కూడా ఒక కుట్రేనని, వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అయితే ఆర్‌టిసి బస్సులను ముందుగానే ప్రభుత్వం నిలిపేయడం, టిడిపి నేతలను గృహ నిర్బంధం చేయడంతో తీవ్ర స్థాయిలో ఉద్రిక్తతలు చోటుచేసుకోలేదు. ఆర్‌టిసి బస్సులను అకస్మాత్తుగా రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురయ్యారు.

రాజకీయ లాభం ఎవరికి ?

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైఎస్ జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేయడంపై సాధారణ ప్రజలు, మేధావుల్లోనూ చర్చ సాగుతోంది. గతంలో చంద్రబాబు ఇలాంటి చర్యలకే ఎన్నికల ముందు పాల్పడినందున 2019లో ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పారని పలువురు గుర్తుచేసుకున్నారు.

మాజీ మంత్రి గంటా అరెస్ట్, బెయిల్

ఎంవిపి కాలనీ : గత చంద్రబాబు ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన గంటా శ్రీనివాసరావును శనివారం ఉదయం 7 గంటలకు ఎంవిపి.కాలనీలోని ఆయన ఇంటి వద్ద పోలీసులు అరెస్టు చేశారు. అక్కడి నుండి ఎండాడ వద్ద ఉన్న దిశా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అక్కడి నుంచి ఉదయం 11 గంటలకు మధురవాడలోని ఎసిబి కార్యాలయానికి తరలించి అక్కడ ఉంచారు. ఆయనతోపాటు అతని కుమారుడు గంటా రవితేజనూ పోలీసులు అరెస్టు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం జరిగే సమయానికి గంటా శ్రీనివాసరావు చంద్రబాబు కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రి ఉన్నారని, ఆ కేసులోనే ఈ అరెస్ట్ జరిగిందని ఉదయం రాష్ట్రమంతటా ప్రచారం సాగింది. దీనిపై స్థానిక పోలీసులు వివరణ ఇస్తూ.. 'స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించిన అరెస్టులు సిఐడి పరిధిలోనే ఉంటాయి. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగానే గంటాను అరెస్టు చేశాం' అని మీడియాకు తెలిపారు.

గంటా, అతని కొడుకు అరెస్ట్ వెనుక?

విశాఖ పోలీసులు గంటాను, ఆయన కుమారుడు రవితేజను అరెస్టు చేయడం వెనుక వ్యూహాత్మక కారణాలే ఉన్నాయని తెలుస్తోంది. విశాఖలో మిగతా నాయకులందరినీ గృహ నిర్బంధం చేసి గంటాను మాత్రమే అరెస్టు చేయడం దీనికి ఊతమిస్తోంది. టిడిపి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా గంటా కొనసాగిన కాలంలో గంటా సుబ్బారావు అనే వ్యక్తి షెల్ కంపెనీ నిర్వహించడం, అందులో గంటా కొడుకు రవితేజ పార్టనర్‌గా ఉండి స్కిల్ డవలప్‌మెంట్ కుంభకోణంలో భాగస్వామ్యం కావడం వంటి విషయాలపై పక్కా సమాచారంతోనే వీరిని అరెస్టు చేసినట్లు చర్చ జరుగుతోంది.

టిడిపి విశాఖ జిల్లా కార్యాలయం వద్ద నేతల కొవ్వొత్తుల ప్రదర్శన

విద్యుత్ వినియోగదారులపై భారాలు వద్దు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపొద్దని వార్వా, నివాస్ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు వార్వా ప్రధాన కార్యదర్శి బిబి.గణేష్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎపిఇపిడిసిఎల్ యాజమాన్యం తాను విద్యుత్ కొనుగోలు చేయడానికి ముందుగా పెట్టిన వర్కింగ్ కేపిటల్‌పై వడ్డీ రూ.420 - రూ.650 కోట్ల వరకూ వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతి కోరుతూ ఎపిఇఆర్‌సికి పిటిషన్ దాఖలు చేయగా, ఎపిఇఆర్‌సి అభిప్రాయాలను తెలియజేయాలని ప్రకటించిందని, దీనిపై ఈ నెల 13న విచారణ జరుగనుందని తెలిపారు. డిస్కమ్‌లకు పవర్ కొనుగోలు చేయడానికి ముందుగా వర్కింగ్ పెట్టుబడి కేటాయించాల్సిన పరిస్థితి రావడానికి కారణం సామాన్య వినియోగదారులు కాదన్నారు. కొన్ని ఆఫీసుల వారు, పరిశ్రమల వారు విద్యుత్ బిల్లుల చెల్లింపులు ఆలస్యం చెయ్యడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీలు సకాలంలో విడుదల చెయ్యకపోవడం వంటివి కారణాలని తెలిపారు. వీటిని సరిచేసుకొనే చర్యలు డిస్కమ్‌లు తీసుకోవాలని తెలిపారు. అంతేగాక ప్రతి వినియోగదారుడు కరెంట్ కనెక్షన్ తీసుకునేటప్పుడు చెల్లించే సెక్యూరిటీ డిపాజిట్లు వేల కోట్ల రూపాయలు డిస్కమ్‌ల వద్ద ఉన్నాయని, వీటిపై వచ్చే వడ్డీని కూడా వర్కింగ్ కేపిటల్‌గా ఉపయోగించవచ్చునని పేర్కొన్నారు. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీలు, ఎఫ్‌పిపిసిఎల పేరిట రకరకాలుగా భారీగా వినియోగదారులపై భారాలు మోపిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఎపిఇపిడిసిఎల్ అభ్యర్థనను తిరస్కరించాలని ఎపిఇఆర్‌సిని కోరారు. ఈ విషయమై లేఖను ఇప్పటికే ఎపిఇఆర్‌సి కార్యదర్శికి పంపించామన్నారు.

'సనాతన ధర్మం' సామాజిక న్యాయానికి విరుద్ధం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆధునిక వ్యవస్థలో సనాతన ధర్మానికి చోటు లేదని, అది సామాజిక న్యాయానికి విరుద్ధమని, వీరేశలింగం, రాజా రామ్మోహన్ రాయ్, గురజాడ, అంబేద్కర్, పెరియార్ వంటి ఎంతోమంది మేధావులు, శాస్త్రజ్ఞులు ఈ సనాతన వాదాన్ని వ్యతిరేకించారని భారత నాస్తిక సమాజం రాష్ట్ర కన్వీనర్ టి.శ్రీరామమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కుల వ్యవస్థను కాపాడడమేకాక అగ్రకుల దురహంకారం, ఆధిపత్యాన్ని కాపాడటం, రాజ్యాంగ హక్కులను కాలరాయడం, మహిళలను అవమానించడం, హక్కులు లేకుండా చేయటం వంటి అవలక్షణాలు ఉన్న సనాతన ధర్మాన్ని మలేరియా, కరోనాల కంటే ప్రమాదకరమైన సామాజిక రుగ్మతగా గుర్తించి సనాతన ధర్మాన్ని వ్యతిరేకించండని తమిళనాడు మంత్రి ఉదయనిది స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు సమంజసమేనని తెలిపారు.

IN THE HONORABLE COURT OF THE MACT CUM IV ADDITIONAL DISTRICT SC&ST SRIKAKULAM
MVOP 27/2023

Between:
Raghupatruni Murali Prasad --Petitioner
And:
Reddi Seshu Babu and 2 others --Respondents

To
R-1. Reddi Seshu Babu S/o Satyanarayana, Driver of AP 31T V 6520,Door No.4-04-25, pedda waltair, Visakhapatnam City & District.
R-2. Paluri Raghava Durgesh S/o Srinivasa Rao, Owener of CAR AP31TU 6520 Residing at 55-31-21,Simhadri puram, H.B colony, Visakhapanam.

పైనెంబరు పిటిషనర్ **compensation** కోరుతూ పై నెంబరు పిటిషన్ దాఖలు చేసి యున్నది. సదరు విషయమై నీకు గల ఆక్షేపణలను **20-09-2023 దీన ఉదయం 10 .30 గంటలకు** కుద్దున గాని వకీల్ ద్వారా గాని తెలియపరచు కొనవలెను లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించడం అవునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

బలగ గణపతి పట్నాయక్
న్యాయవాది,
శ్రీకాకుళం,
Cell No: 9492762514.

IN THE HON'BLE COURT OF THE VIth ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 171 / 2022 O.S. 649 / 2011

Between:
Pujya Sujatha Agro Farms (P) Ltd. Reptd by its Managing Director Raju.S.Sagi . . . . D.Hr
And:
Srinivasa Paint Stores and Other . . . J.Dr.

NOTICE

JDR No.2:
K.Srinivasa Rao,
S/o. Late Ankala Rao, D.No. 47-3-8 Dwaraka Nagar, Visakhapatnam.

పై నెంబరు అమలును మీ నుండి రావలసిన డిక్రీ సొమ్ము రూ. 13,24,396/-లు వసూలు నిమిత్తం సదరు కేసును దాఖలు చెయ్యగా సదరు అమలునందు మీకు రూలు 22 నోటీసు మీకు ఎన్నిసార్లు పంపించిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం తే:22-9-2023దీకి వాయిదా అయివున్నది. కావున **తే:22-09-23దిన ఉదయం 10-30 నిIIలకు** పైకోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మాణించడమగును.

(By Court Order)
L.SATYANARAYANA
Advocate,
Ramachandra Residence
D.No. 10-4-20, Ramnagar,
Visakhapatnam.
Cell:9440584322
Visakhapatnam
DT. 09-9-2023

IN THE HON'BLE COURT OF THE VIIth ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
E.P. 141 / 2022 O.S. 212 / 2009

Between:
Uma Raju Sagi . . . . D.Hr
And:
K.Srinivasa Rao . . . J.Dr.

NOTICE

JDR:
Kunapureddy Srinivasa Rao,
S/o. Late Ankala Rao, D.No. 49-54-6/7, B.S.Layout, Seethammadhara, Visakhapatnam.

పై నెంబరు అమలును మీ నుండి రావలసిన డిక్రీ సొమ్ము రూ. 24,93,739/-లు వసూలు నిమిత్తం మీ యొక్క స్థిరాస్థి జప్తు నోటీసు మీకు ఎన్నిసార్లు పంపించిననూ మీరు తీసుకోని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం తే:09-10-2023దీకి వాయిదా అయివున్నది. కావున **తే:09-10 23దిన ఉదయం 10-30 నిIIలకు** పైకోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మాణించడమగును.

(By Court Order)
L.SATYANARAYANA
Advocate,
Ramachandra Residence
D.No. 10-4-20, Ramnagar,
Visakhapatnam.
Cell:9440584322
Visakhapatnam
DT. 09-9-2023

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.757/2022

Between :
Sri Marothi Nooka Raju . . . Plaintiff
And:
Sri Peddada Rama Kishore ...Defendant

SUMMONS

To,
The Defendant:
Sri Peddada Rama Kishore,
S/o. not known,
Working as Plant Attendant,
SMS-2, Emp.No.123778,
Visakhapatnam Steel Plant,
R/at D.No.20-8-9/1, Sitanagaram,
S.C.Colony, Pedagantyada,
R.H.C. Visakhapatnam-530044.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **22-09-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. SIVA PRASAD,
Advocate, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S. 203/2019

Between :
Pericherla Venkata Ramanamma & 4 others . . . Plaintiffs
And:
Koppilla Satyavathi & 23 others ...Defendants

SUMMONS

To,
Defendant No.14:
Kallepalli Vasu,
S/o. Late Krishnam Raju, Hindu,
aged about 40 years,
R/at C/o. Nadimpalli Gopi,
Jayanthivanipalem,
Nidigattu, Dorathota,
Bheemili Mandal,
Visakhapatnam District.

Please take notice that the above named plaintiffs has instituted the above suit against you and others for partition of the plaint schedule properties and other reliefs and the matter stands posted to **22-09-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
S.D. JAGANNADHA RAJU,
Advocate
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.405/2022

Between :
CANARA BANK,
Steel Plant Branch,
Visakhapatnam,
Rep. by its Branch Manager ...Plaintiff
And
Smt. Sukanti Mahanandia ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Smt. Sukanti Mahanandia,
W/o. Praveen Mahanandia,
Hindu, aged about 35 years,
R/at Quarter No.302 D,
Sector 10, Ukkunagaram,
Visakhapatnam-530032.

Take notice that, the above named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **26-09-2023 at 10:30 A.M**. Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.39/2022

Between :
CANARA BANK, Duvvada Branch,
Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
M/s. Sagar Fabs and Interirors,
Rep. by its Prop:
Sri Kattumalla Sagar ...Defendant

SUMMONS

To, **The Defendant:**
M/s. Sagar Fabs and Interirors,
Rep. by its Prop:
Sri Kattumalla Sagar,
D.No.24-35-5, Flat No.201,
Sri Lakshmi Nilayam,
VUDA Colony, Vinayakanagar,
Pedagantyada,
Visakhapatnam-530026.

Take notice that, the above named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **25-09-2023 at 10:30 A.M**. Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S.264/2023 & I.A.1002/2023

Between:
Rayaprolu Srinivas…Petitioner/Plaintiff
And:
M/s. Kumar Hospitals Pvt. Ltd.,
Rep. by its Managing Director
Dr. Golagani Ashok Kumar …Respondent/Defendant

SUMMONS/NOTICE

To, **Respondent/Defendant :**
M/s. Kumar Hospitals Pvt. Ltd.,
Rep. by its Managing Director
Dr. Golagani Ashok Kumar,
S/o. Late Rama Rao, Plot No.17A,
Health City, Chinagadili,
Visakhapatnam-40 and also at
D.No.6-13-2, Koyya Street,
Near Mental Hospital, China Waltair,
Visakhapatnam-530017.

Please take notice in O.S.264/2023 and I.A.1002/2023 filed by plaintiff against you for recovery of amount of **Rs.44,69,500/-** and subsequent interest and costs, other reliefs further the plaintiff also filed I.A.1002/2023 for attachment of petition schedule amounts lying with Authorized Officer, The Visakhapatnam Co-Operative Bank Limited, Visakhapatnam and the matter stands posted to **25-09-2023** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte, as per law.

(By Order of the Hon'ble Court)
W.V.B. RAMALINGAM (Buchi)
Advocate, Visakhapatnam

అర్చకులకు ఆలయాల్లో వారసత్వపు హక్కు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు వారసత్వపు హక్కును కల్పిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక దేవాదాయ శాఖ ఉప కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్చకులు పూర్తి వివరాలను 38, 43 రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. అర్చకులకు వంశపారంపర్య హక్కు కల్పించినందున ఆయా రిజిస్టర్లలో పూర్వాపరాలు అవసరమన్నారు. రూ.5 లక్షలలోపు ఆదాయం ఉన్న ఆలయాల నిర్వహణకు సంబంధించిన దరఖాస్తులు కమిషనర్‌కు పంపాలని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి స్కీం కింద బిసి, ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో నిర్మిస్తున్న ఆలయాల పనులను పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి ఆలయానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ కింద చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై జాప్యం ఉండరాదన్నారు. ఆలయాలు, సత్రాల ఆస్తుల లీజులకు సంబంధించి నిబంధనలను పాటించాలని, 11 ఏళ్ల లీజుకు ఇస్తే కచ్చితంగా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలని అన్నారు. ఆలయాలు, సత్రాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని, ధూప దీప నైవేద్యం స్కీమును పక్కగా అమలు చేయాలని అన్నారు. సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ కమిషనర్ సురేష్ బాబు, ఉప కమిషనర్ ఎన్.సుజాత, సహాయ కమిషనర్లు కె.శిరీష, చంద్రశేఖర్, అన్నపూర్ణ, డివివి.ప్రసాద్ పాల్గొన్నారు.

13న లక్ష తులసి పూజ

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం కుంతీ మాధవ్ స్వామి ఆలయంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించే లక్ష తులసి పూజను విజయవంతం చేయాలని ఎంపిపి రాంబాబు భక్తులను కోరారు. కుంతీ మాధవ్ స్వామి ఆలయంలో శనివారం భక్తులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఉదయం 7 గంటల నుంచి అభిషేకాలు, 9 గంటల నుంచి లక్ష తులసి పూజా కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఓ భక్తుడు ఎం.సన్నిబాబు ఆలయాన్ని పువ్వులతో అలంకరణ చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భక్తులు నారాయణరావు, ప్రసాదు, అప్పలనాయుడు, సత్యనారాయణ, జయం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం గంభీరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో ఇటీవల మృతి చెందిన పిచ్చుకల రమణమ్మ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం రూ.10 వేలును వైస్ ఎంపిపి బొట్ట ధనలక్ష్మి ఆధ్వర్యాన అందించారు. ఈ కార్యక్రమంలో బోట్ల రామకృష్ణ, ఎంపిటిసి మాజీ సభ్యులు ఉప్పాడ సూరిబాబు, వెల్ఫేర్ సెక్రెటరీ దివ్య, వాలంటీర్ రమేష్ పాల్గొన్నారు.

అనాథలకు జెసిఐ చేయూత

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరానగర్‌లో ఉన్న ఆనంద్‌మార్గ్ అనాథ గృహానికి జెసిఐ వైజాగ్ పారామౌంట్ శనివారం వాటర్ ఫిల్టర్‌ను బహూకరించింది. జెసిఐ డాక్టర్ విజయ్‌కుమార్ పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆనంద్‌మార్గ్ సంస్థ సభ్యులు ఆచార్య సౌమ్యానంద అవధూత, ఆర్‌ఎ పాత్రో జెసిఐకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఐ వైజాగ్ పారామౌంట్ అధ్యక్షుడు కాకర్ల శ్రీధర్, డాక్టర్ విజయ్ కుమార్, గిరిజ పాల్గొన్నారు.

శొంఠ్యాంలో పిహెచ్‌సి ఏర్పాటుకు శంకుస్థాపన

పిహెచ్‌సికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం శొంఠ్యాంలో రూ.2.40 కోట్లతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలన్న సంకల్పంతో గ్రామగ్రామానా, వార్డుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం సృష్టికర్త జగనన్న అన్నారు. గ్రామాలలో లేవలేని రోగుల వద్దకు వైద్యులు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్య సూచనలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ గంగునాయుడు, ఎంపిడిఒ లవరాజు, వైసిపి మండల అధ్యక్షులు బంక సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, స్థానిక సర్పంచ్ లంక లావణ్య, నాయకులు రాంబాబు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, జి.శ్రీను, బిఆర్‌బి.నాయుడు, బోట్ల రామకృష్ణ, పల్ల దుర్గ, కోరాడ వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలో ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభం

మద్దిలో ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభంలో ఎమ్‌డి రాజేష్ తదితరులు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆటో మోటివ్ షోరూమ్ (ట్రాక్టర్ల)ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్‌డి రాజేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పద్మనాభం మండలం ఎక్కువగా వ్యవసాయాధారితమని, రైతులు పశువులను పోషించలేక వ్యవసాయ పనులకు ట్రాక్టర్లపై ఆధారపడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న ట్రాక్టర్లకు ఎటువంటి మరమ్మతులు వచ్చినా సర్వీసింగ్ నిమిత్తం సుమారు 560 కిలోమీటర్ల దూరం రావాల్సి వస్తోందని, దీని దృష్టిలో పెట్టుకొని 'స్వరాజ్' ఇక్కడ ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్వీసింగ్ తదితర సేవల కోసం 9226817777 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, ధర్మేష్, రజని, 10 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో డెలివరీలు పెంచాలి

డిఎంహెచ్‌ఒ జగదీశ్వరరావు

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కేసులను పెంచాలని జిల్లా వైద్యాధికారి జగదీశ్వరరావు సూచించారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి సందర్శించి డెలివరీ కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ నెలకు 5 నుంచి 10 డెలివరీ కేసులను వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు. ఈ కేసులను ఆరోగ్యశ్రీలో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆనందపురం వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ షేక్ సహీనాజ్ ఆధ్వర్యాన కుసులవాడ పంచాయతీ ఇచ్చాపురం గ్రామం, ఆనందపురం పంచాయతీ ఎస్సీ,బీసీ కాలనీ, లోడగలవాణిపాలెంలో మూడు సాధారణ కాన్పులు జరిపించారు, తల్లులు, బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం పిహెచ్‌సి సామాజిక వైద్యాధికారి పి.సాంబమూర్తి, పిహెచ్‌ఎన్ టి.కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ తరగతులు ప్రారంభం

ఎన్ఎంఎంఎస్ తరగతుల ప్రారంభంలో మాట్లాడుతున్న మురళీమోహనరావు

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జెడ్పీ హైస్కూల్‌లో శనివారం ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్నూరు మురళీ మోహనరావు మాట్లాడుతూ, గతేడాది ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో 23 మంది పాసవ్వగా, ఈ ఏడాది శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రణాళికా రూపొందించామని తెలిపారు. ఎఫ్ఐఎస్ ప్రధాన కార్యదర్శి రేఖ అప్పారావు, ఉపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, వై.వి.రమణ, ఎల్.వి.శ్రీనివాసరావు, జి.వి.అప్పారావు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు పరిధి మంగమారిపేట జంక్షన్‌లో శనివారం మహిళలకు ప్రత్యేకంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక కలిగొట్ల స్వీర్ల శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన వికాస్ తరంగిణి సహకారంతో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో వైద్యులు లీల, జ్యోతి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ కె.శ్రీరామచంద్రమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, ఫౌండేషన్ ప్రతినిధులు కె.సూర్యనారాయణ, వెంకట భానోజీరావు, శ్రీనివాసరావు, తరంగిణి సంస్థ కో-ఆర్డినేటర్ డాక్టర్ లత, సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌వర్మ, రామానుజం తది తరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆటో బోల్తా : డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు పరిధి చినముసిడివాడ వద్ద ఆటో బోల్తా పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం... పురుషోత్తపురం ప్రాంతానికి చెందిన సురేష్, సంతోష్, వాసు, కృష్ణ అప్పన్నపాలెంలో బార్‌లో మద్యం తాగారు. భోజనం కోసం పెందుర్తి వెళ్తుండగా చినముసిడివాడ వద్ద ఆటో బోల్తా పడింది. ఆటో నడుపుతున్న కృష్ణపై ఆటో పడడంతో తలకు తీవ్ర గాయమైంది. చెవిలో నుంచి రక్తస్రావమైంది. వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కెజిహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

'ఆర్ఇసిఎస్‌ను దోచుకున్న అమర్‌నాథ్'

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అనకాపల్లి నియోజకవర్గంలోని ఆర్ఇసిఎస్ సంస్థను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, సంస్థ మాజీ చైర్మన్, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ కలిసి రూ.100 కోట్ల మేర దోచుకున్నారని జనసేన చోడవరం నియోజవర్గం ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు ఆరోపించారు. శనివారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా అనకాపల్లి ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సేవలు అందిస్తూ ఆర్ఇసిఎస్ మంచి పేరు తెచ్చుకుందన్నారు. గుడివాడ అమర్‌నాథ్ అనకాపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత బొడ్డేడ ప్రసాద్‌తో చేతులు కలిపి పలు అక్రమాలకు తెర తీశారన్నారు. సెల్ కంపెనీల మాదిరిగా తప్పుడు సంస్థలను ఏర్పాటు చేసి వాటి ద్వారా సంస్థకు అవసరమైన విద్యుత్తు పరికరాలను కొనుగోలు చేశారన్నారు. అలా కొనుగోలు చేసిన వాటిలో నాణ్యత కొరవడిందని తెలిపారు. కొన్నింటికి దొంగ బిల్లులు సృష్టించి సంస్థ డబ్బును స్వాహా చేశారని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లోనూ అవినీతి చోటుచేసుకుందన్నారు. ఈ అవినీతి వ్యవహారాన్ని గమనించిన అధికార పార్టీకి చెందిన అనకాపల్లి ఎంపి, చోడవరం, గాజువాక, యలమంచిలి ఎమ్మెల్యేలు ఆర్ఇసిఎస్ రద్దుచేసి ఎపిఇపిడిసిఎల్‌లో విలీనం చేయాలని ప్రభుత్వానికి లేఖ రాశారని చెప్పారు. దీని ఆధారంగా ఆర్ఇసిఎస్‌ను రద్దుచేసి ఎపిఇపిడిసిఎల్‌లో విలీనం చేశారన్నారు. ఇది జరిగిన ఏడాదిలోనే రూ.155 కోట్లు లాభం సంస్థకు వచ్చిందన్నారు. బొడ్డేడ ప్రసాద్ సంస్థ చైర్మన్‌గా ఉండగా సంస్థకు భారీగా నష్టాలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. సమావేశంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, ఆ పార్టీ అనకాపల్లి నాయకులు దూలం గోపి పాల్గొన్నారు.

జివిఎంసి కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి కాంట్రాక్టర్లు చేసిన పనుల పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలని జివిఎంసి మేయర్, కమిషనర్లకు జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కోరింది. శనివారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ ప్రస్తుతం చేస్తున్న పలు అభివృద్ధి పనులకుగాను రూ.150 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిని కూడా త్వరగా చెల్లించాలని కోరుతున్నామన్నారు. గత నెల 29న నగరంలోని ఆశీలుమెట్ట జంక్షన్ వద్దనున్న మహారాష్ట్ర మండలిలో జరిగిన జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఎన్నికల కమిటీకి ఇచ్చిన బాధ్యత ప్రకారం నూతన కార్యవర్గ కమిటీని సీనియర్ కాంట్రాక్టర్లతో సంప్రదించి ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. నాలుగున్నర సంవత్సరాలుగా స్పెషల్ డెవలప్‌మెంట్ బిల్లుల చెల్లింపులు జరగలేదన్నారు. కోర్టుకు వెళ్లినవారికి మాత్రమే చెల్లింపులు జరిపి, కోర్టుకు వెళ్లని వారికి చెల్లింపులు జరపకపోవడం శోచనీయమన్నారు. చెల్లింపులు జరిపేటప్పుడు సరళీకృత విధానాన్ని అమలుజేయాలని కోరుతున్నామన్నారు. తమ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షునిగా రొంగలి జగన్నాథం, గౌరవాధ్యక్షునిగా వి.సత్యనారాయణ, అధ్యక్షునిగా గొంపా చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా పిఎస్.ప్రసాద్, బి.రామా నాయుడు, పి.అప్పలరాజు, జి.దేముడు, ఎం.సంజీవరెడ్డిలను ఎన్నుకున్నామన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంట్రాక్టర్లు

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ జి.డి.బాబు

ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి -ములగాడ : నేర నివారణలో భాగంగా మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే ఆటో డ్రైవర్లకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. నేరాలను అరికట్టడంలో పోలీసులకు ఏ విధంగా సహకరించాలన్న దానిపై సిఐ జి.డి.బాబు అవగాహన కల్పించారు. నేర నివారణలో పోలీసులకు ప్రజలు, ఆటో డ్రైవర్లు సహకరించాలని కోరారు. నేర రహిత సమాజంగా ఉండటానికి అందరి సహాయసహకారాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

రమణికుమారికి శుభాకాంక్షలు తెలుపుతున్న బెహరా

రమణికుమారికి అభినందనలు

ప్రజాశక్తి -గోపాలపట్నం : శ్రీకాకుళంలోని అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా వైసిపి మహిళా నాయకులు పేడాడ రమణికుమారి నియమితులైన సందర్భంగా జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేడాడ నరసింగరావు, జి.అప్పలస్వామినాయుడు, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, నేలపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఉట్ల సంబరాలు

ప్రజాశక్తి -ములగాడ : మల్కాపురం గొల్లవీధిలో శ్రీ విజ్ఞాన మండలి యాదవ సంఘం ఆధ్వర్యాన మూడు రోజులుగా నిర్వహిస్తున్న కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శనివారం ఉట్ల సంబరాలు నిర్వహించారు. కృష్ణుడు వేషధారణలతో పురవీధుల్లో తిరుగుతూ ఉట్లను కొట్టారు. సాయంత్రం శ్రీకృష్ణుని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కుల పెద్దలు, యువత పాల్గొన్నారు.

గుర్రంపాలెంలో అన్న సమారాధన

ప్రజాశక్తి-పెందుర్తి : మండలంలోని గుర్రంపాలెంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యాన అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మూడు రోజులు ఉట్టు కొట్టే కార్యక్రమంతో పాటు వేడుకలు నిర్వహించామని తెలిపారు.

చంద్రబాబు అరెస్టుపై ఖండనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు తగదని పలువురు నేతలు ఖండించారు.

గాజువాక : చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానం సరిగ్గా లేదని కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ అధ్యక్షులు జె.ముత్యాలు పేర్కొన్నారు. ఎవరిపైనైనా ఆరోపణలు వస్తే వారిని అదుపులోకి తీసుకొనేటప్పుడు న్యాయపరంగా కొన్ని నియమాలు పాటించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడుగా చంద్రబాబుపై పోలీసులు వ్యవహరించిన తీరు సరిగా లేదన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఉందని తెలిపారు.

చంద్రబాబును అరెస్ట్‌ను సిబిఎన్ మిత్రమండలి సభ్యులు టి హర్షవర్ధన్, పాండురంగ జయరాజు ఖండించారు. చంద్రబాబు సభలకు ప్రజాధరణను చూసి ఓర్వలేక ఇటువంటి చర్యలకు వైసిపి ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు.

సీతమ్మధార : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తోందని జనసేన పిఎసి సభ్యుడు కోన తాతారావు ఆరోపించారు. పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం తప్ప గడిచిన నాలుగున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఉషాకిరణ్, కెఎస్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గరికపాటి వర్ధంతి

వెంకన్నపాలెంలో రాజారావు చిత్రపటానికి పూలమాలు వేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -ములగాడ : ప్రజా నాట్యమండలి వ్యవస్థాపకులు డాక్టర్ గరికపాటి రాజారావు వర్ధంతిని వెంకన్నపాలెం సిఐటియు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాజారావు చిత్రపటానికి సిఐటియు నేత కె.పెంటారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి మల్కాపురం జోన్ గౌరవాధ్యక్షులు ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, వైద్య వృత్తి మాత్రమే కాకుండా అనేక నాటకాలను ప్రదర్శించి ప్రజలను చైతన్యం చేసేవారని కొనియాడారు. రాజారావు ఆశయ సాధనలో నడుచు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు డి.రాము, బి.సూరిబాబు, బి.రాంబాబు, కె.రమణ, రాజు, సిఐటియు నాయకులు పి.పైడిరాజు, జి.నరేష్, ఎం.కృష్ణారావు పాల్గొన్నారు.

ఆదర్శవంతుడు గరికపాటి

ఉక్కునగరం : ఉక్కునగరంలోని సిఐటియు కార్యాలయంలో డాక్టర్ గరికపాటి రాజారావు వర్ధంతిని నిర్వహించారు. ప్రజా నాట్యమండలి సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి విశాఖ జిల్లా అధ్యక్షులు గుర్రం రమణ, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరాం మాట్లాడుతూ, ప్రజలకు సందేశాన్ని అందించడానికి మాటల కంటే పాటలు గొప్పవన్నారు. సున్నితంగా స్పష్టంగా ప్రజల గుండెలను తాకుతాయని పేర్కొన్నారు. సమాజంలో మార్పు కోసం కళాకారులు కలిసి గట్టిగా పని చేయాలని కోరారు. కృష్ణార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, జి.సత్యనారాయణ, వరకుమార్, కె.శ్రీనివాస్, నాగలింగం, భాస్కర్, సింహాచలం, శంకరరెడ్డి సువర్ణరాజు, ఇతర కళాకారులు పాల్గొన్నారు.

స్టీల్ సిఐటియు కార్యాలయంలో రాజారావు చిత్రపటానికి పూలమాలు వేస్తున్న నాయకులు

శంకర్ ఫౌండేషన్ డిజిఎంకు ప్రశంసలు

ప్రజాశక్తి-వేపగుంట : నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా అద్భుత పనితీరు కనబరిచిన కె.బంగార్రాజుపై ఆసుపత్రి యాజమాన్యం ప్రశంసలను కురిపించింది. ఈ సందర్భంగా బంగార్రాజును ఆసుపత్రి జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, డాక్టర్లు టి.రవీంద్ర, నస్రిన్, శిరీష, కృష్ణ, సీత, వేణుగోపాల్, కనకరాజు సత్కరించారు. బంగార్రాజు పాలసీల ఆమోదం, ప్లాన్ పటిష్టపరచడంలో, లైసెన్ కార్యక్రమాలు నిర్వహించడంలో ఆసుపత్రికి మంచిపేరు, ప్రఖ్యాతలు సంపాదించారని వారు కొనియాడారు.

శంకర్ ఫౌండేషన్ పిఆర్ డిజిఎం బంగార్రాజును సత్కరిస్తున్న ఆసుపత్రి యాజమాన్య ప్రతినిధులు

వైసిపిలో 100 మంది చేరిక

ప్రజాశక్తి - కరాస: జివిఎంసి 52వ వార్డు పరిధి మర్రిపాలెం వుడా లే-అవుట్‌లోని వైసిపి కార్యాలయంలో 63వ వార్డు ఇన్‌ఛార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు సోమాదుల సురేష్, రాజు, దేవి ఆధ్వర్యాన శనివారం తెలుగుదేశం పార్టీ నుంచి సుమారు వందమంది వైసిపిలో చేరారు. వారికి పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి బద్రీనాథ్, 63వ వార్డు నాయకులు కొట్నాన రవి, ఎలగాడ రాజు, అడపాక అప్పారావు, జి.రమణమూర్తి, సూరాడు పెంటారావు, గౌరీశ్వరరావు, నాగమణి, సిహెచ్.రమణ, భాస్కరరావు, నమ్మి శ్రీను, హరీష్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 12,556 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ లీగల్ : విశాఖ జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 12,556 కేసులు పరిష్కారమయ్యాయి. విశాఖ జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎస్.శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజీమార్గమే రాజమార్గమన్నారు. సమన్యాయం, శాశ్వత పరిష్కారం న్యాయ సేవ ప్రాధికార సంస్థ ద్వారా లభిస్తుందన్నారు. ఇరుపక్షాలు సంపూర్ణ ఫలాలను పొందడానికి ఈ అదాలత్ పనిచేస్తోందని తెలిపారు. బ్యాంకులు, బీమా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, కార్మిక సమస్యలు, విడాకులకు సంబంధంలేని కుటుంబ న్యాయస్థానం కేసులు రాజీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. రెండవ అదనపు న్యాయమూర్తి ఎం.వెంకటరమణ మాట్లాడుతూ, సత్వర, శాశ్వత న్యాయం పొందడానికి న్యాయ సేవ ప్రాధికార సంస్థ చక్కని మార్గం అన్నారు. న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎంవి.శేషమ్మ మాట్లాడుతూ, కేసుల రాజీకి ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా 39 బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం వరకు 12,556 కేసులు రాజీ అయినట్లు చెప్పారు.

జాతీయ లోక్ అదాలత్‌ను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరిధర్

గాజువాకలో...

గాజువాక : గాజువాక కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీవిద్య, థర్డ్ ఎసిఎంఎం జడ్జి రాజేంద్రబాబు, 8వ ఎసిఎంఎం జడ్జి వై.శ్రీలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి ప్రేమలత ఆధ్వర్యాన జాతీయ మెగా లోక్అదాలత్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ శ్రీవిద్య మాట్లాడుతూ, రాజీ మార్గమే రాజ మార్గమని, అందరూ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవి.స్వామి మాట్లాడుతూ, లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవడం ద్వారా కాలం, ధనం, సమయం వృథా కాకుండా ఉంటాయని తెలిపారు. పలు కేసులలో కక్షిదారులు హాజరై వందల సంఖ్యలో పరిష్కరించుకున్నారు.

రీ సర్వేలో డి పట్టా లబ్ధిదారుల పేర్లు తొలగింపుపై కవగుంటలో విచారణ

ప్రజాశక్తి -రావికమతం

మండలంలో కవగుంట గ్రామంలో జగనన్న భూ హక్కు భూ రక్ష రీ సర్వేలో డి పట్టా లబ్ధిదారుల పేర్లు తొలగింపు విషయమై శనివారం గ్రామంలో తహశీల్దార్ ఎస్.ఏ మహేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. గ్రామంలో గ్రామసభ నిర్వహించి గతంలో డి పట్టాలు పొంది నేడు డిఎల్ఆర్‌లో నమోదు కాని 26 మంది రైతులను గుర్తించారు. గతంలో డి పట్టా పొందని రైతులను కూడా గుర్తించి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా తహసిల్దారు ఎస్.ఏ మహేశ్వరరావు మాట్లాడుతూ, ఎవరి పేర్లు అయితే నమోదు కాలేదో అటువంటి వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. డి పట్టా, పాసు పుస్తకాలు గతంలో పొందిన వారందరికీ నేడు డిఎల్ఆర్‌లో నమోదు చేసి వారికి పాస్ పుస్తకాలు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. డీ ఫాం భూములు సాగు చేసుకుంటున్న రైతులను కూడా గుర్తించి వారి పేర్లను కూడా నమోదు చేసి హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. జరిగిన తప్పుల విషయమై బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న రైతులందరికీ భూములను మరలా సర్వే చేపించి భూ హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల సర్వేయర్ సత్యనారాయణ, విలేజ్ సర్వేయర్ రవి, లైసెన్స్ సర్వేరు మోహన ఆధ్వర్యంలో రైతుల భూములను క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ ఆర్ సత్యనారాయణ, ఆర్ఐ సతీష్, విఆర్ఓ సత్తిబాబు, రీసర్వే సర్వేయర్ రవి, సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న అధికారులు

సమావేశంలో పాల్గొన్న పలు పార్టీల నాయకులు

రాజ్యాంగానికి లోబడే నడుచుకోవాలి

ప్రజాశక్తి -అనకాపల్లి

భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, విధులకు లోబడే ఏ మతమైనా, సనాతన ధర్మమైనా ఉండాలని పలు పార్టీల ప్రతినిధులు స్పష్టం చేశారు. స్థానిక కోడుగంటి గోవిందరావు భవనంలో శనివారం ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు అధ్యక్షతన సనాతన ధర్మం-సామాజిక న్యాయం అనే అంశంపై చర్చ నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, సిపిఐ ఎంఎల్ నాయకులు పిఎస్ అజయ్‌కుమార్, బిఎస్పీ నాయకులు సూదికొండ మాణిక్యం, మాట్లాడుతూ ఏ మతమైనా ఏ సనాతన ధర్మమైనా భారత రాజ్యాంగానికి లోవడి ఉండాలని, వాటిని అతిక్రమించడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ఎన్నికలలో తాము ఇచ్చిన హామీలనుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి ప్రభుత్వం ఇటువంటి అంశాలను తెరపైకి తెస్తోందన్నారు. 9 ఏళ్ల క్రితం బిజెపి ఇచ్చినటువంటి హామీలు నదుల అనుసంధానం, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, ధరలు పెరుగుదలపై ప్రజలకు వివరణ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇటువంటి చర్చలతో ప్రజల దృష్టిని ప్రక్కదోవకు మళ్లిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోన లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో శనివారం గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. వ్యక్తిత్వ వికాసంపై ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అనకాపల్లి బ్రాంచ్ మేనేజర్, ఏఎంఏఎల్ పూర్వ విద్యార్థి అయిన సుర్ల సత్తిబాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్క విద్యార్థి వారి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆలోచన రహితమైన నిర్ణయాలు తీసుకొంటున్నారని, విద్యార్థి దశనుండే వ్యక్తిత్వ వికాసం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, అధ్యాపకులు సాగర్, డాక్టర్ సుధాకర్, సూపరింటెండెంట్ అనురాధ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తోడపెద్దు అప్పగింత

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం చిన రామస్వామి దేవస్థానం సూరిశెట్టి వారి తోడపెద్దు అప్పగింత కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ధర్మకర్త విల్లూరి జోగినాయుడు కుమారుడు మహాలక్ష్మి ఆధ్వర్యంలో విల్లూరి పైడారావ్, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ వివి రమణమూర్తి, వివివి సత్యనారాయణమూర్తి, మల్ల సన్యాసినాయుడు, పీలా సోంబాబు, మల్ల అంజిబాబు, సూరిశెట్టి వారి తాడు పెద్దు నిర్వాహకులు పిళ్లారామ అప్పారావు, కర్రి రాజు తాడుపెద్దు నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తోడపెద్దును అనంతపూర్ నుంచి తీసుకురావడానికి కావలసిన ధన సహాయం చేసిన వివి రమణమూర్తికి సూరిశెట్టి వారి తాడు పెద్దు నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పరవాడపాలెంలో వీధి దీపాల ఏర్పాటు

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని పరవాడపాలెం గ్రామంలో శనివారం వీధిదీపాలను సర్పంచ్ బలిజి మంగ ముసలి నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలో విద్యుత్ లైట్లు కాలిపోవడంతో వాటి స్థానాల్లో కొత్తవి వేశారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

హెరిటేజ్ పాల సేకరణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని భోగాపురం గ్రామంలో హెరిటేజ్ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రాన్ని శనివారం డెయిరీ రీజనల్ మేనేజర్ పి.నాగ అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ ద్వారా రైతులు అనేక లాభాలు పొందవచ్చని తెలిపారు. పాడిపశువులకు, పాడి రైతులకు బీమా సదుపాయం హెరిటేజ్ డెయిరీ ప్రవేశపెట్టిందని చెప్పారు. రైతులు సరఫరా చేస్తున్నా పాలకు అధిక ధర చెల్లిస్తుందన్నారు. పాడి పశువులకు కత్రిమ గర్భధారణ వ్యాక్సిన్ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, పాడి రైతులు రుత్తల రమణారావు, లాలం ప్రసాదు, కూండ్రపు తాతబాబు, కూండ్రపు వెంకట్రావు, లాలం సంజీవరావు, లాలం సతీష పాల్గొన్నారు.

హెరిటేజ్ డెయిరీ పథకాల కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

11న చలో కలెక్టరేట్‌కు తరలిరావాలి

ఎపి గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్

మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్

ప్రజాశక్తి-అనకాపల్లి

గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 11న జరిగే చలో అనకాపల్లి కలెక్టరేట్‌కి తరలిరావాలని ఎపి గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంట శ్రీరామ్ పిలుపునిచ్చారు. అనకాపల్లి దొడ్డి రాము నాయుడు భవన్లో శనివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గొర్రెలు, మేకల మేత, నివాస స్థలాలను స్థానిక ప్రజా ప్రతినిధులు అమ్ముకోవడం జరుగుతుందని, దీనిని నిరసిస్తూ సెప్టెంబర్ 11 ఉదయం 10 గంటలకు సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కశింకోట మండలం తేగాడ గ్రామంలో సర్వే నెంబర్ 103లో 35 ఎకరాలు స్థలంలో 1996లో గొర్రెలు మేకలు మేత కోసం, రాత్రి బసలకు స్థలాన్ని అప్పటి తహశీల్దార్ కేటాయించడం జరిగిందని తెలిపారు. దీనిని స్థానిక ప్రజా ప్రతినిధులు అమ్ముకోవడం వలన కొంతమంది ఆక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారన్నారు. దీనిపై స్థానిక తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. జీవోలు 559, 1016 ప్రకారం గొర్రెలు మేకల పెంపకం దారులకు 25 ఎకరాలు వరకు స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సర్వశుద్ధి తాతారావు, పల్లా వెంకయ్య నాయుడు, చందక నాగేశ్వరరావు, కుండల శ్రీను, పక్కుర్తి వెంకట అప్పారావు, కుండల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు పేరు చెప్పి గ్రావెల్ దోపిడీ

ప్రజాశక్తి-దేవరాపల్లి

తహశీల్దార్ పేరు చెప్పి గ్రావెల్‌ను అక్రమంగా దోసేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు. మండలంలోని వెంకటరాజుపురం గ్రామ సమీపంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపాడుతున్న కొండ ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. అనంతరం వెంకన్న విలేకర్లతో మాట్లాడుతూ నియోజక వర్గంలోని వైసీపీ నాయకులు ఎక్కడ సిసి, బిటి రోడ్లు వేసినా గ్రావెల్ ఇక్కడ నుంచే తరలిస్తున్నారన్నారు. గతంలో వెంకటరాజుపురం గ్రామానికి చెందిన కొంతమంది పేదలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయగా, ఇప్పుడు ఆ భూమిలో రాత్రి పూట ప్రొక్లెయినర్‌తో తవ్వకాలు చేపట్టి వందలాది లారీలతో గ్రావెల్ తరలిస్తున్నారని ఆరోపించారు. పట్టాదారులు అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తే మంత్రి వర్యులకు తహశీల్దార్ తవ్వమన్నారని చెబుతున్నారన్నారు. దీనిపై సోమవారం దేవరాపల్లి తహశీల్దార్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయగా, కనీసం పట్టించుకోకపోగా, ప్రభుత్వ ఇచ్చిన పట్టాలు తీసుకురండి అంటున్నారని పేర్కొన్నారు. లక్షలు విలువ చేసే గ్రావెల్‌ను అక్రమంగా తవ్వకాలు చేస్తున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే గ్రావెల్ తవ్వకాలు నిలుపుదల చేయాలని, తవ్వకందార్లుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బి జగ్గారావు, గోకాడ గంగునాయుడు, గోకాడ గురువులు, రాములు, షేక్ అప్పాసాహబ్, సబ్బి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ తవ్వే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వెంకన్న తదితరులు

బాల కార్మికుల చేత పని చేయించిన వారికి జరిమానా

ప్రజాశక్తి-చోడవరం : 14 సంవత్సరాల లోపు పిల్లలచే దుకాణాలలో పనిచేస్తున్న 9 మంది దుకాణ యజమానులకు శనివారం చోడవరం సివిల్ కోర్టులో జరిగిన లోక్ అదాలత్‌లో సివిల్ జడ్జి శివ కిరణ్ జరిమానాలు విధించారని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ తెలిపారు. తమ శాఖ పరిధిలో పాడేరు మండలంలో నాలుగు, పెదబయలు ఒకటే, సబ్బవరం 2, దేవరాపల్లి 1, వి.మాడుగుల 1 చొప్పున దుకాణం దారులకు జరిమానా విధించారని పేర్కొన్నారు. కిరాణా షాపుల్లోనూ, టీ స్టాల్స్ వంటి వాటిలో చిన్నపిల్లలచే పనిచేయడం నేరమని, తమ దాడుల్లో కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

15లోపు ఈ - క్రాప్ నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - యలమంచిలి : ఈ నెల 15వ తేదీ లోపు ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారి మోహనరావు శనివారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతుకు ఏ పథకం వర్తించాలన్నా ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అని పేర్కొన్నారు. మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ఈ క్రాపింగ్ నమోదులో బిజీగా ఉన్నారని రైతులు వారికి తోడ్పాటును అందించాలని కోరారు. నీటి ఎద్దడి కారణంగా వరి వేయని రైతులు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అందుబాటులో ఉంటాయని, కావలసిన రైతులు రిజిస్ట్రేషను చేసుకోవాలని కోరారు. గడ్డి, జొన్న విత్తనాల కోసం సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అమ్మానాన్న సేవా సంఘం వ్యవస్థాపకులు కర్రి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో విశాఖ కేర్ ఆస్పత్రికి చెందిన వైద్య నిపుణులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందిస్తారని పేర్కొన్నారు. ఉచితంగా బిపి, ఆర్‌బిఎస్, ఈసిజి, బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్, ఆర్థోపెడిక్ అండ్ కార్డియాలజీ తదితర పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని జనసేన పార్టీ మండల నాయకులు కుంచ అంజిబాబు అన్నారు. మండలంలోని చౌడువాడ గ్రామంలోని యువతకు శనివారం ఆయన వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఖాళీ సమయంలో క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికే మండలంలోని అనేక గ్రామంలో జనసేన పార్టీ తరపున తాను సమకూర్చును క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ వాలీబాల్ కిట్టును మారపరెడ్డి శివ, నాగులపల్లి మల్లి నాయుడు చేతుల మీదుగా అందజేశారు.

వాలీబాల్ కిట్టు అందజేస్తున్న అంజిబాబు తదితరులు

మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు

లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని అనకాపల్లి జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. న్యాయస్థానాల్లో జరిగే లోక్ అదాలత్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు పేరిట కోర్టుల మెట్లెక్కి ఆర్థికంగా ఇబ్బంది పడేవారు ఎందరో ఉన్నారని, అలాంటి వారికి లోక్ అదాలత్‌లు దోహదపడతాయని చెప్పారు. అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివ కిరణ్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అదాలత్ లో సివిల్ కేసులు 90, క్రిమినల్ కేసులు 2255, మొత్తం 2345 కేసులు పరిష్కారమయ్యాయి. రు.4,21,46221 ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కేసులు పరిష్కారమయ్యాయి. 1992లో నమోదైన 205/1992 డిక్లరేషన్ దావా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పరిష్కారమైంది. న్యాయవాదుల సహకారంతో ఈ పరిష్కారం జరగడాన్ని న్యాయమూర్తి ప్రదీప్ అభినందించారు. బార్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్, సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వియ్యపు అప్పారావుకు సిపిఐ నేతల నివాళి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామ శాఖ సిపిఐ సభ్యులు వియ్యపు అప్పారావు శనివారం ఉదయం అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్ చికిత్స పొందుతూ మరణించారు. అయిన అంత్యక్రియలు మామిడిపాలెం లో జరిగాయి. సిపిఐ అనకాపల్లి మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు, జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకర్రావు, ఏఐటియుసి నాయకులు మిర్తిపాటి కాశప్పారావు, పనగంటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి-నక్కపల్లి: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. గరుడాద్రి పర్వతం పైన, దిగువున ఉపాలయాల్లోనూ అర్చక బృందం ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.ప్రతి శనివారం దాతల సహాయంతో నిర్వహించే అన్న సమారాధనలో సుమారుగా 1000 మంది భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు పాల్గొన్నారు .

పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. మండలంలోని వాడ్రాపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా శనివారం బాలింతలు, గర్భిణులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్త్రీ, శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంజలి, భవాని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోషకాహార కిట్లు అందజేస్తున్న సర్పంచ్ నూకరాజు

చట్టానికి లోబడే బాబు అరెస్టు : వైసిపి

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

చట్టానికి లోబడే చంద్రబాబు అరెస్టు జరిగిందని, అవినీతి, అక్రమాలకు పాల్పడే వారికి తప్పక శిక్ష ఉంటుందని వైసిపి నేతలు అన్నారు. చంద్రబాబు అరెస్టుపై హర్షం వ్యక్తం చేస్తూ వారు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో శనివారం పలుచోట్ల సమావేశాలు ఏర్పాటు చేశారు.

ఎంవిపి.కాలనీ : చంద్రబాబు అరెస్టును స్వాగతిస్తున్నామని విశాఖ తూర్పు నియోజకవర్గంలోని పలు వార్డుల కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జిలు వెల్లడించారు. ఈ మేరకు శనివారం లాసన్స్ బే కాలనీ వైసిపి తూర్పు నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. రూ. 371 కోట్ల స్కాంలో చంద్రబాబు కీలక నిందితుడని తెలిపారు.

కలెక్టరేట్ : చంద్రబాబు అరెస్టుతో ఎన్‌టిఆర్ ఆత్మ శాంతిస్తుందని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో టిడిపి భూ స్థాపితం అయినట్లేనన్నారు. చట్టం ముందు నేరస్తులు లొంగక తప్పదని విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. శనివారం మీడియాతో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో వాస్తవం బయట పడిందన్నారు.

ఆరిలోవ : స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో ప్రభుత్వ నిధులను షెల్ కంపెనీలకు మళ్లించి మోసాలకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఆమె తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు అప్పటి కేబినెట్‌ను తప్పుదోవ పట్టించి స్కిల్ డవలెప్‌మెంట్ పేరిట మోసాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాయని, దోచేసిన సొమ్మును తొలుత విదేశాలకు ఆ తర్వాత స్వదేశానికి తీసుకొచ్చినట్టు తెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు, గొలగాని శ్రీనివాసరావు, మోహనరావు పాల్గొన్నారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో కెకె.రాజు మాట్లాడుతూ, చంద్రబాబు జూన్ 2014లో అధికారం చేపట్టిన 2 నెలలకే స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంకు ఊపిరి పోసారని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని, రూ. 371 కోట్లను షెల్ కంపెనీల ద్వారా మళ్లీ తన జేబులో చంద్రబాబు వేసుకున్నారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. తప్పు చేసిన వ్యక్తిని సిఐడి అరెస్టు చేస్తే కక్ష సాధింపు అంటూ గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు.

మాట్లాడుతున్న జివిఎంసి మేయర్ హరివెంకట కుమారి

నక్కపల్లి : స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో చంద్రబాబుపై రెండేళ్ల కిందటే సిఐడి అధికారులు కేసు నమోదు చేశారని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం పై సిఐడి అధికారులు రెండేళ్ల పాటు దర్యాప్తు చేపట్టి ఆధారాలతో చంద్రబాబుతో పాటు ,స్కాం లో ఉన్న వారందరి పైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీ నానాజీ, పార్టీ నాయకులు అయినంపూడి మణిరాజు, పాపారావు, గంటా తిరుపతిరావు, రాజు, ఎల్లేటి సత్యనారాయణ ,శ్రీను ,అల్లాడ కొండ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : స్కిల్ డెవలప్మెంట్ స్కాంల ప్రభుత్వం డబ్బు రూ.371 కోట్ల అవినీతి జరిగిందని జిల్లా వ్యవసాయ సలహా అభివృద్ధి కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. స్థానిక విశ్రాంతి భవనంలో శనివారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి పబ్లిక్ వింగ్ ప్రచార కమిటీ చైర్మన్ దగుపల్లి సాయిబాబా, పట్టణ అధ్యక్షులు దనిశెట్టి బాబూరావు, నాయకులు ఇసారపు తాతారావు, బీసీ నాయకులు పక్కుర్తి లోవకుమార్, దేవర రాజేష్ కన్నా, రామకృష్ణ, కేసన కుర్తి సత్తిబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు అక్రమాల డొంక కదిలింది : మంత్రి అమర్‌నాథ్

ఎంవిపి.కాలనీ : 40 ఇయర్స్ ఇండస్ట్రీ, రాజకీయాల్లో ఎంతో అనుభవజ్ఞుడనని, అవినీతికి ఆమడ దూరంలో ఉంటానని చెప్పుకు తిరుగుతున్న టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాపం పండిందని, అవినీతి డొంక కదిలిందని, ఇక ఆయన శేష జీవితం జైలు పాలేనని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఫోర్జరీ, కరప్షన్, చీటింగ్ వంటి నేరాలకు పాల్పడినట్లు ప్రాథమిక సాక్ష్యాధారాలు లభించడం వల్లే ఆయనపై 10 నుంచి 12 కేసులు పెట్టారని తెలిపారు. దయచేసి ఈ వ్యవహారాన్ని ఎవరూ రాజకీయ కోణంలో చూడొద్దని అమర్‌నాథ్ విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు అరెస్టుతో వైసిపికి సంబంధం లేదు : ఉపముఖ్యమంత్రి బూడి

కె.కోటపాడు : చంద్రబాబు అరెస్టుకు తమ పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. చంద్రబాబు దోచుకున్న డబ్బుపై పక్కా ఆధారాలతో ఏపి సిఐడి కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు చెప్పారు. శనివారం ఆయన స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో పనిచేసిన మంత్రులు, ఆయన అనుచర గణాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ స్కాముకు పాల్పడ్డారని ఆరోపించారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, తప్పు చేసిన వారు తప్పించుకోలేరని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఎంపిపి రెడ్డి జగన్మోహన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం సిగ్గుచేటు : ప్రసాద్

మునగపాక రూరల్ : చంద్రబాబు అరెస్టుపై టిడిపి శ్రేణులు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్‌లో ఎటువంటి కుట్ర, కుతంత్రాలు లేవన్నారు. రూ. 371 కోట్ల జమ విషయంలో అప్పటి ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ తదితరులు విముఖత వ్యక్తం చేయడంతో పాటుగా సంతకాలు చేయకపోయినా డొడ్డి దారిన వాటిని విదేశాలకు చెందిన పలు బోగస్ కంపెనీలకు జమ చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, దొడ్డి బుజ్జి, నరాల శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా గణపతి విగ్రహాల తయారీ

ప్రజాశక్తి - యలమంచిలి

చిన్నా పెద్దా, ఊరూ వాడా తేడా లేకుండా అందరూ ఐక్యంగా జరుపుకొనే పండుగ వినాయక చవితి అనడంలో అతిశయోక్తి లేదు. వీధుల్లో బృందాలు ఏర్పడి మండపాలు నిర్మించి పోటా పోటీగా విగ్రహాలు ప్రతిష్ఠించి అట్టహాసంగా జరుపుకొనే పండుగ వినాయక చవితి. చవితి పండుగ ఆరు నెలలు ఉండగానే వినాయక విగ్రహాల తయారీకి అవసరమైన సామాగ్రి అమర్చుకోవడంలో నిమగ్నమైపోతారు. ఆ తర్వాత తయారైన విగ్రహాలకు నెలరోజులు ముందుగానే రంగులు అద్దడంలో కళాకారులు మునిగిపోతారు. విగ్రహాల తయారీదార్లకు ఈ సీజన్‌లోనే ఉపాధి దక్కుతుంది. అది కూడా వర్షాలు లేకుండా వాతావరణ సహకరిస్తేనే.

విగ్రహాలకు తుది మెరుగులు దిద్దుతున్న కళాకారుడు

విగ్రహాల తయారీకి షెడ్డు నిర్మించుకోవాలి. నమూనాల ప్రకారం కొబ్బరి పీచు, అట్టపెట్టెలు, కలప, పేపరు, మడి సరుకు మట్టి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మొదలైనవి అమర్చుకున్న తర్వాత తయారీకి అవసరమైన నైపుణ్యం గల కళాకారుల్ని అడ్వాన్స్ ఇచ్చి పెట్టుకోవాలి. మడి సరుకు రేట్లు, కూలీ రేట్లు అధికమవడంతో విగ్రహాల రేట్లు కూడా పెంచాల్సి వస్తోందంటున్నారు కళాకారులు. యలమంచిలి పెంజెరువు సమీపంలో గత 45 ఏళ్ల నుంచి విగ్రహాల తయారీలో ఉంటున్నామని కాకినాడకి చెందిన వరహాలు చెప్పారు. పదడుగుల ఎత్తు దాటిన విగ్రహాలకు డిజైన్ బట్టి రూ.12 వేలకు అమ్మితే గాని గిట్టుబాటు కాదని చెబుతున్నారుర. ఐదారు అడుగుల విగ్రహాలు మాత్రం రూ.5 వేలకు దొరుకుతాయన్నారు. 18 వేల ఇళ్ళు గల యలమంచిలి లాంటి మున్సిపాలిటీలో సుమారు 500 విగ్రహాలు కొలువౌతాయన్నారు. యలమంచిలి పరిసరాల్లో విగ్రహాల తయారీకి మూడు ప్రాంతాలు ప్రసిద్ధి గాంచాయి. వాటిలో పెంజెరువు, కుమ్మరి వీధి, కొత్త ఎర్రవరం ప్రాంతాలున్నాయి. ఈ మూడు ప్రాంతాల్లోను సుమారు 3 వేల పెద్ద విగ్రహాలు తయారౌతాయి. విగ్రహాల తయారీ సీజన్లో వంద మందికి పైగా కళాకారులు కలకత్తా, భువనేశ్వర్ మొదలైన ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడకు వచ్చి పనిచేస్తుంటారు. ఇవి కాక వేల సంఖ్యలో చిన్న చిన్న మట్టి వినాయక విగ్రహాలు ఇళ్లలోని పూజలకు ఉపయోగపడేలా తయారు చేస్తారు. వీటిని కొన్ని సేవా సంస్థలు ముందుగానే ఆర్డర్లు ఇచ్చి రంగులు అద్దని మట్టి విగ్రహాలు ఉచితంగా గృహస్తులకు పంచుతారు. ఈ పండుగ సీజన్ కళాకారులకు కాస్త ఉపాధి కల్పించేది కావడంతో అందరూ ఈ వృత్తిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : మాజీ మంత్రి చింత కాయల అయ్యన్న పాత్రుడు తాత రుత్తల లచ్చాపాత్రుడు 41వ వర్ధంతి సందర్భంగా అయ్యన్న వ్యవసాయ క్షేత్రం వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయంలో లచ్చా పాత్రుడు, అయ్యన్న తండ్రి చింతకాయల వరహాలు దొర విగ్రహాలను మున్సిపాలిటీ కౌన్సిలర్స్ అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్, కుటుంబ సభ్యులు ఆవిష్కరణ చేశారు. చింతకాయల అయ్యన్నపాత్రుని హౌస్ అరెస్ట్ చేయడంతో కుటుంబ సభ్యులు విగ్రహావిష్కరణ చేశారు.

పూలమాల వేస్తున్న పద్మావతి

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న పాల ట్యాంకర్

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : స్థానిక నాలుగు రోడ్ల కూడలికి సమీపంలో ఉన్న బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ వద్ద శనివారం తెల్లవారుజామున పాలను సరఫరా చేసే ట్యాంకర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో ఆ విద్యుత్ స్తంభం విరిగిపోయింది. ట్యాంకర్ డ్రైవర్ వాహనాన్ని వెనుకకు తీస్తుండగా, స్తంభాన్ని ఢీకొనడంతో అది విరిగిపోయింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఘటన రాత్రి సమయంలో చోటుచేసుకోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

లారీ ఢీకొట్టడంతో విరిగిన విద్యుత్ స్తంభం

చంద్రబాబు అరెస్టుపై నిరసనలు

పెందుర్తిలో ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ విశాఖ. అనకాపల్లి జిల్లాల్లోని టిడిపి శ్రేణులు శనివారం నిరసనలు తెలిపాయి. ధర్నాలు, మానవహారాలు నిర్వహించారు. చంద్రబాబును విడుదల చేయాలని నినాదాలు చేశారు.

పద్మనాభం : పద్మనాభం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన ధర్నా చేశారు. బస్సులు, వాహనాలను నిలిపివేశారు. జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కె.దామోదరరావు, పార్టీ మండల అధ్యక్షులు కోరాడ రమణ, యూత్ అధ్యక్షులు సుమంత్‌నాయుడును పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.లీలావతి, ఎం.నందీశ్వరరావు, ఆర్ఎఎన్.మూర్తి, ఈగల శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

తగరపువలస : తగరపువలస వై.జంక్షన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వానపల్లి సత్య, జోగ సన్యాసిరావు పాల్గొన్నారు. భీమిలి రోడ్డు పాత ఆంధ్రా బ్యాంక్ జంక్షన్ వద్ద టైర్లు కాల్చి నిరసన తెలిపారు. పార్టీ యువ నాయకులు గరే సదానంద, మాజీ కౌన్సిలర్ ఎంవి.గురుమూర్తి పాల్గొన్నారు. నల్ల చొక్కాలు, బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. భీమిలి గంట స్తంభం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిరాజు, పోతురాజు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగిన పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళన చేస్తే అరెస్టు చేస్తామని సిఐ రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాసి త్రినాధ్ కుమార్, వర్మ, సత్య, చిన్నయ్య, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు. 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబును నగర పోలీసులు విశాఖలోని అతని నివాసం వద్ద హౌస్ అరెస్టుచేశారు.

మధురవాడ : జివిఎంసి 5, 6, 7, 8 వార్డులకు చెందిన టిడిపి నాయకులను ముందస్తుగానే పోలీసులు అరెస్టు చేసి పిఎం.పాలెం స్టేషన్‌కు తరలించారు. మరి కొంతమందిని హౌస్ అరెస్ట్ చేశారు. నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యాన మధురవాడ కూడలి వద్ద జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు అరెస్టుచేశారు.

పెందుర్తి : పెందుర్తి కూడలిలో టిడిపి నాయకులు శనివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అప్పలనాయుడు, మడక పార్వతి పాల్గొన్నారు.

సీతమ్మధార : 26వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ముక్కా కిషోర్‌కుమార్‌ను, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఇన్‌ఛార్జి గంటా విజయ్, తదితరులను నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేసి సిపి ఆఫీస్‌కు తరలించారు. ఈ అరెస్టులను ఖండిస్తూ 26వ వార్డు పార్టీ కార్యాలయం వద్ద పెడ్డా లక్ష్మణ్ ఆధ్వర్యాన నిరసన తెలిపారు.

ఆరిలోవ : ఆరిలోవ టిడిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున బిఆర్‌టిఎస్, పెదగదిలి కూడలిలో ఆందోళన, నిరసన, ధర్నాలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొంతసేపు బిఆర్‌టిఎస్ రోడ్డును దిగ్బంధం చేశారు. పోలీసులు 21 మందిని అదుపులోకి తీసుకొని ఆరిలోవ పోలీస్టేషన్‌కు తరలించారు.

గాజువాక : జివిఎంసి 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పులి రమణారెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు. ముసిరి శ్రీనివాసరావును ముందస్తు అరెస్ట్ చేశారు.

అచ్యుతాపురంలో బండారు, నేతలు

సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధి సింహాచలం పరిసర ప్రాంతాల్లో కార్పొరేటర్ పీవీ నరసింహంతోపాటు పలువురు నాయకులు అరెస్ట్ చేశారు. అడవివరంలో పివి ఆధ్వర్యాన, కుమ్మరిదిబ్బ ప్రాంతంలో తెలుగు యువత అధికార ప్రతినిధి సతివాడ శంకర్రావు ఆధ్వర్యాన రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో పంచదార శ్రీనివాసరావు, సిరిపురపు సురేష్, భోగపురపు పైడికొండ, రమణ, లండ శ్రీను పాల్గొన్నారు.

గోపాలపట్నం : పశ్చిమ ఎమ్మెల్యే గణబాబును శనివారం తెల్లవారుజామున పోలీసులు ఆయన స్వగృహంలో అదుపులోకి తీసుకొని ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలిసిన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పోలీసులు గోపాలపట్నంలో ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసి తెలుగుదేశం నాయకులను, కార్యకర్తలను ముందస్తుగానే గృహ నిర్బంధంలో ఉంచారు. మరి కొంత మందిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఆనందపురం: చంద్రబాబు అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధమని వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఖండించారు. మేధావులు, రాజకీయ పార్టీలన్నీ ఈ విషయంపై తీవ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. గంభీరం మాజీ సర్పంచ్ వానపల్లి ముత్యాలరావు, ఈశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆనందపురం కూడలిలో నిరసన తెలపడానికి వచ్చిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.

కె.కోటపాడులో పైలా, నేతలు

విశాఖ కలెక్టరేట్ : జగన్ సర్కారు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని టిడిపి మాజీ మంత్రి కోండ్రు మురళీ మోహన్‌రావు అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి నీతిమాలిన చర్య ఒక్క జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జగన్ ఒక స్క్రిప్ట్ ఇచ్చి లండన్‌కు వెళ్లారన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి నజీర్, లీగల్ సెల్ ప్రెసిడెంట్ కెవి.స్వామి, పార్టీ నాయకులు పిఎస్.నాయుడు, బోగి రమణ, వెన్నెల ఈశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతోందని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ అన్నారు.

నర్సీపట్నం టౌన్:మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపద్యంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇంట్లో నుండి ఎవరిని బయటికి రానీకుండా పోలీసులు అడ్డుకున్నారు. అయ్యన్నపాత్రుడను హౌస్ అరెస్ట్ చేశారు. కౌన్సిలర్లు శ్రీకాంత్, దనిమిరెడ్డి మధు, పైల గోవిందు తదితరులను కోటవురట్ల, ఎస్ రాయవరం స్టేషన్లకు తరలించినట్లు తెలిసింది. జడ్పిటిసి శుకల రమణమ్మను ధర్మసాగరంలో గృహ నిర్బంధం చేశారు. చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై మున్సిపల్ కౌన్సిలర్ మాజీ మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి మీడియాతో భావోద్వేగంగా మాట్లాడారు.

నక్కపల్లి: నక్కపల్లిలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ను అదుపులోకి తీసుకునేందుకు ఉదయాన్నే సీఐ అప్పన్న ,ఎస్ఐ శిరీష పోలీస్ సిబ్బందితో వెంకటేష్ ఇంటికి వెళ్లారు.వెంకటేష్ ను అరెస్ట్ చేసి నర్సీపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఉపమాకలో కొప్పిశెట్టి బుజ్జి ను గృహనిర్బంధం చేసి , కోటవురట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. పాయకరావుపేటకు చెందిన పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, నాయకులు విలియం కేరి, జి.నాగరాజు, పి.పండు, గిరిధర్ లను పాయకరావుపేటలో అరెస్టు చేసి నక్కపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. నక్కపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

కోటవురట్ల:చంద్రబాబునాయుడు అరెస్టు నేపథ్యంలో మండలం టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను, ఎంపీటీసీ సభ్యులు పి.సూర్యారావు, సహా పలువురు టిడిపి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు. బికే పల్లి గ్రామంలో జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి, బికేపల్లి సర్పంచ్ లింగన్న నాయుడు, కొడవటిపూడి ఎంపీటీసీ సూర్య ప్రకాష్, జానకి హరి, కసిరెడ్డి యేసు పాల్గొన్నారు.

యస్.రాయవరం:మండలంలో టీడీపీ నాయకులను పలు చోట్ల పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు. మండలం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, మాజీ మండలం పార్టీ అధ్యక్షులు నలపరాజు వెంకటపతి రాజు, గుర్రం రామకృష్ణ తదితరులు పోలీసులు అరెస్ట్ చేసి కోటవుట్ల పోలీస్ స్టేషన్‌కి తరలించారు. రాయవరంలో మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు కందులు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కొత్తపోలవరం ఎన్టీఆర్ విగ్రహం ఎదుట కార్యకర్తలు నిరసన చేపట్టారు.

చీడికాడ: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి, సర్పంచులు రోడ్లపై బైఠాయించి సీఎం డౌన్ డౌన్, చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని నిరసన చేపట్టారు. పోలీసులు వీరిని అరెస్టు చేసి స్టేషన్ తరలించి పూచికతలపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పి చిన్నంనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, మాజీ జెడ్పిటిసి పి.రమణమ్మ మాజీ ఎంపీపీ కే కళావతి, ఎంపీటీసీలు కోటి, ముత్యాల నాయుడు, సర్పంచ్ కే సూరి నాయుడు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

అనకాపల్లి : టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును సిఐడి అధికారులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులుగా భావిస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు పేర్కొన్నారు. టిడిపి నాయకుల ముందస్తు అరెస్టుల్లో భాగంగా పట్టణ సీఐ మోహన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు నాగజగదీష్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. చంద్రబాబు అరెస్టుపై పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం నుండి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు టిడిపి శ్రేణులు ప్రదర్శన చేసి, అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు.టిడిపి నాయకులు బిఎస్ఎంకె జోగినాయుడు, కొణతాల శ్రీనివాసరావు, బొడ్డపు ప్రసాద్, పోలారపు త్రినాధ్ పాల్గొన్నారు.

కశింకోట : టిడిపి మండల నాయకులు కాయల మురళి, వేగి గోపికృష్ణ, సిద్దిరెడ్డి సూర్యనారాయణ, ఒమ్మి సత్యనారాయణ, వేగి వెంకటరావులను పోలీసులు అరెస్టు చేశారు. పల్లపు సోమవారంలో గొంతుని శ్రీనివాసరావుని, పరవాడపాలెంలో రమణమూర్తిని హౌస్ అరెస్టు చేశారు. తాళ్ళపాలెం జంక్షన్‌లో నైనంశెట్టి రమణరావు, ఉల్లింగల రమేష్, జెర్రిపోతుల నూకి నాయుడు ఆధ్వర్యాన నిరసన తెలిపారు.

దేవరాపల్లి : మండలంలోని కాశీపురం, రైవాడ, దేవరాపల్లి నాలుగు రోడ్లు కూడలిలో టిడిపి శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపాయి. కాశీపురంలో ప్రధాన రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఎఎస్ఐ మల్లికార్జునరావు ఆధ్వర్యాన అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. టిడిపి నేతలు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సోమిరెడ్డి గోవింద, గంధం జగన్నాథం, చల్ల నానాజీ పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని కింతాడ శివారు కోండ్రపు వారి పాలెం, చౌడువాడ, గొండుపాలెం, సూదివలస, సంతపాలెం గ్రామాల్లో కార్యకర్తలు రోడ్లపై నిరసనలు చేపట్టారు. కల్లూరు సూర్యనారాయణ, కసిరెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు. కె.కోటపాడు మూడు రోడ్ల జంక్షన్లో నిరసన చేపట్టిన టిడిపి నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావును అరెస్టు చేసి కసింకోట పోలీసు స్టేషన్‌కు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడును పరవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగాయి. అనకాపల్లిలో అరెస్టు చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, నాయకులు మల్ల సురేంద్ర, సబ్బవరపు గణేష్‌ను బుచ్చయ్యపేట పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్కడ నాగ జగదీష్ అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు.

చీడికాడలో..

వడ్డాది : టిడిపి చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబును శనివారం వడ్డాదిలో ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. దొండా నరేష్ ఆధ్వర్యాన వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి కార్యకర్తలు మానవహారం చేపట్టారు. పొట్టిదొరపాలెంలో ర్యాలీ నిర్వహించారు.

చోడవరం: చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడును చోడవరంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి కె.కోటపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు వెళ్లి వారిని పరామర్శించారు. పరవాడ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జిని చోడవరం స్టేషన్‌లో నిర్బంధించారు.

అచ్యుతాపురం : అచ్చుతాపురం జంక్షన్‌లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు అడ్డుకోగా, తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఎస్ఐ సన్యాసినాయుడు ఆధ్వర్యాన రాజాన రమేష్ కుమార్, డ్రీమ్స్ నాయుడు, గొర్రె శ్రీనివాస్ యాదవ్, తమరాల తాతబాబు తదితరులను అరెస్టు చేశారు. పూడిమడకలో మెరుగు బాపునాయుడును ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

యలమంచిలి : టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మెయిన్ రోడ్డుపై బైఠాయించారు. టౌన్ ఎస్ఐ పాపినాయుడు ఆధ్వర్యాన మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, నాయకులు ఎ.రమణబాబు, బొద్దపు శ్రీనివాసరావు, సురకాసుల రమణబాబును అరెస్టు చేసి రాంబిల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పప్పలను పోలీసు ఎస్కార్ట్‌తో దిమిలిలోని ఆయన సొంతింటికి తరలించి గృహనిర్బంధం చేశారు.

రాంబిల్లి : టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కసిరెడ్డి అప్పలస్వామి నాయుడు ఆధ్వర్యాన టిడిపి నాయకులు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి రాంబిల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మునగపాక రూరల్ : మునగపాక మెయిన్ రోడ్‌లో సైకో జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి ధర్నా చేశారు. దీంతో పోలీసులు టిడిపి నేతలు దొడ్డి శ్రీనివాసరావు, భీమరశెట్టి శ్రీనివాసరావు, దాడి ముసలి నాయుడు, పెంటకోట విజయ్, జానకి తదితరులను అరెస్టు చేశారు. టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావును పరవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పరవాడ: మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని మండలంలోని వెన్నలపాలెం గ్రామంలో ఆయన స్వగృహంలో పోలీసులు శనివారం హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం బండారుతో పాటు మాజీ జెడ్‌పిటిసి పైలా జగన్నాథరావును అచ్యుతాపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్న తీవ్రంగా ఖండించారు.

బైరా దిలీప్ ఖండన

అనకాపల్లి : టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అరెస్ట్ చేయడమే కాక, నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా అనకాపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర టీడీపీ నాయకులను గృహ నిర్బంధం చేయడాన్ని బైరా ఫౌండేషన్ ఛైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎలాంటి కారణం, నోటీసు ఇవ్వకుండా తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితను గృహ నిర్బంధం చేయటం ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని దిలీప్ మండిపడ్డారు.

నర్సీపట్నంలో అయ్యన్న ఇంటి వద్ద బందోబస్తు

ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ స్వతంత్రమైనది

- సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ స్వతంత్రమైనదని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం విశాఖలోని బీచ్ రోడ్డులోగల ఓ హోటల్‌లో ప్రముఖ న్యాయవాది టివిఎస్‌కె కనకరాజు రచించిన 'ట్రయల్ లాయర్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అన్ని వృత్తుల కంటే న్యాయవాద వృత్తి అత్యంత ఉత్తమమైనదని తెలిపారు. దిగువ న్యాయస్థానాల్లో వచ్చే తీర్పులు సర్వోన్నత న్యాయస్థానాలకు ఒక నిఘంటువుగా ఉంటాయని వివరించారు. ప్రముఖ న్యాయవాదిగా కనకరాజు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి న్యాయవాదీ వృత్తిలో ప్రవేశించిన తొలి అడుగుల్లోనే ఈ పుస్తకాన్ని చదవడం అవసరమన్నారు. కోర్టులో కేసులు దాఖలు చేసే విధానం, న్యాయవిద్య, దిగువ న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు వంటి అంశాలను పొందుపరిచిన తీరు న్యాయవాదులకు ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించే న్యాయవాదులకు ఇటువంటి రచనలు అవసరమన్నారు. సాక్ష్యాల సేకరణ, కోర్టులో వాటిని సమర్పించే తీరు వంటి అంశాలను జూనియర్ న్యాయవాదులు క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఇటీవల ప్రసార మాధ్యమాలు న్యాయమూర్తుల పట్ల చూపిస్తున్న అత్యుత్సాహం, మితిమీరిన ప్రచారం న్యాయవ్యవస్థకు గొడ్డలిపెట్టుగా తయారైందని తీవ్రంగా స్పందించారు.

ప్రభుత్వ తీరు తీవ్ర అభ్యంతరకరం

- చంద్రబాబు అరెస్టును ఖండించిన సిపిఎం

ప్రజాశక్తి -విశాఖ కలెక్టరేట్,అనకాపల్లి : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ప్రభుత్వం అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లా కమిటీలు పేర్కొన్నాయి. ఈ మేరకు ఆయా జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథం శనివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. బాబు అరెస్టును ఖండించారు. తక్షణమే ఆయన్ని విడిచిపెట్టి స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగిన అవినీతి, ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా విచారణ జరపాలని కోరారు. టిడిపి కార్యకర్తలను ఎక్కడికక్కడ నిర్బంధించడం, అరెస్టులు చేయడాన్ని ఖండించారు. లోకేష్ పట్ల వ్యవహరించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని తెలిపారు. నిరసన చేసేందుకు ఉన్న హక్కును కాలరాయడం తగదన్నారు.